క్లుప్తంగా

ఎన్‌సీసీ కేడెట్‌కు సన్మానం



విద్యారణ్యపురి: ఈనెలలో పది రోజులపాటు హిమాచల్ ప్రదేశ్ మనాలిలో అడ్వెంచర్ క్యాంపులో హనుమకొండ ప్రభుత్వ పింగిళి కళాశాలలోని బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, ఎన్‌సీసీ కేడెట్ ఎం.మహాలక్ష్మి పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈమేరకు కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమెను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, ఎన్‌సీసీ కేర్ టేకర్ డాక్టర్ సువర్ణ, అధ్యాపకులు సురేష్‌బాబు, కల్పన, యుగేందర్, వెంకటలక్ష్మి, కల్పన, మధు, రామకృష్ణారెడ్డి, కేడెట్లు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన గురుకుల విద్యార్థులు

మడికొండ: జేఈఈ మెయిన్స్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర మడికొండ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. కళాశాలకు చెందిన కే.శంకర్‌సింగ్ 90.38, బి.రవితేజ 88.83, జీ.సన్నీ 83.20, వికలాంగుల కోటాలో పీ.లక్ష్మణ్ 243వ ర్యాంక్ సాధించినట్లు వివరించారు. అలాగే, కళాశాల నుంచి జేఈఈ అడ్వాన్స్‌కు 16 మంది విద్యార్థులు అర్హత సాధించారని అన్నారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, కళాశాల సిబ్బంది అభినందించారు.

సైనిక్ స్కూల్‌ను తరలించొద్దు

కేయూ క్యాంపస్: 2016వ సంవత్సరంలో వరంగల్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సైనిక్ స్కూల్‌ను కరీంనగర్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ తరలించుకుపోయే యోచనను విరమించుకోవాలని బహుజన విద్యార్థి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ డిమాండ్ చేశారు. కేయూలో లైబ్రరీ వద్ద శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సైనిక్ స్కూల్‌ను వరంగల్ జిల్లాలోనే నెలకొల్పేలా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సంఘం బాధ్యులు ప్రసన్నకుమార్, దుర్గం మహేష్, హరికృష్ణ, సాగర్, సందీప్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ రుణం తీర్చుకుందాం




కాజీపేట అర్బన్: బీఆర్‌ఎస్ పార్టీ తమకు ఎంతో ఇచ్చిందని, ఈక్రమంలో తిరిగి ఆ రుణం తీర్చుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. ఈనెల 27న నిర్వహించనున్న సభకు విరాళంగా రూ.లక్ష 30 వేలను పే బ్యాక్ టూ బీఆర్‌ఎస్ పార్టీ పేరిట మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు 31వ డివిజన్ కార్యకర్తలు శనివారం అందజేశారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి వినయ్‌భాస్కర్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుండు సదానందం, జానకీరాములు, ఫాతిమాచారి, వెంకటేశ్వర్లు, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును ఎత్తివేయాలి



మడికొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్ మడికొండ – రాంపూర్ గ్రామాల మధ్య ఉన్న డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించాలని కోరుతూ 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యాలయానికి పోస్ట్ కార్డులను శనివారం పోస్టు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు, విద్యార్థులు సుమారు 6వేల పోస్టు కార్డులను పోస్ట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జానపట్ల సారయ్య, కాశేశ్వరపు రాజేందర్, తక్కళ్లపల్లి రాంగోపాల్ రావు, శ్యామ్, బుర్ర రాజేందర్, గుంజె రవి, తండ శంకర్, బోగి మహేందర్, ధనుంజయ్, శ్రీనివాస్, మహేందర్, సాయిలు, దేవేందర్, పల్లపు యాదగిరి, నర్సింగరావు, రాజ్‌కుమార్, వెన్నమల్ల రమేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత



హన్మకొండ కల్చరల్: ఈనెల 29 నుంచి మే 10వ తేదీ వరకు భద్రకాళి దేవాలయంలో జరగనున్న భద్రకాళి – భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను భద్రకాళి దేవాలయ ఈఓ శేషుభారతి ఆహ్వానించారు. ఈమేరకు హనుమకొండ రాంనగర్‌లోని నివాసంలో మంత్రిని శేషుభారతితో పాటు దేవాలయ ముఖ్య అర్చకుడు నాగరాజు శర్మ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

మూణ్నాళ్ల ముచ్చట.. బారికేడ్ల ఏర్పాటు

- మడికొండ – ధర్మసాగర్ మార్గంలో నిత్యం భారీ వాహనాల రాకపోకలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

మడికొండ: మడికొండ – ధర్మసాగర్ రోడ్డులో భారీ వాహనాల రాకపోకలతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈక్రమంలో ఇప్పటివరకు పలువురి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దాంతో గ్రామంలోకి లారీలు, టిప్పర్లు, డోజర్లు రాకుండా గతంలో పోలీసులు, స్థానికులు కలిసి బారికేడ్లను ఏర్పాటు చేశారు. మడికొండ చౌరస్తా, గ్రామ శివారు పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద బారికేడ్లను నిర్మించారు. అయితే, ఓ లారీ పెద్దమ్మ గుడి వద్ద బారికేడ్‌ను మరునాడే ఢీకొట్టగా అది నేలకూలింది.



మడికొండ పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్‌ను ఢీ కొట్టిన లారీ

నాలుగు రోజుల తర్వాత మడికొండ చౌరస్తా వద్ద బారికేడ్‌ను మరో లారీ ఢీకొట్టింది. అనంతరం, ఇటీవల వారం రోజుల క్రితం ఇరువైపులా మళ్లీ బారికేడ్లను నిర్మించగా పెద్దమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసి బారికేడ్‌ను ఓ టిప్పర్ శనివారం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో అది పూర్తిగా ధ్వంసం అయింది.

అవగాహన అవసరం

రింగ్ రోడ్డు నుంచి మడికొండ గ్రామం మీదుగా నగరంలోకి, అలాగే నగరం నుంచి మడికొండ మీదుగా రింగ్ వైపునకు వెళ్లే భారీ వాహన డ్రైవర్లు గూగుల్ మ్యాప్ ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. బారికేడ్ల ఏర్పాటు విషయమై తెలియక చాలామంది డ్రైవర్లు రాకపోకలు సాగిస్తూ వాటిని ఢీ కొడుతున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసిన అనంతరం నెల రోజుల పాటు పోలీసులు కాపలా కాస్తూ డ్రైవర్లకు అవగాహన కలిస్తూ వారిని దారి మళ్లించాలి. అలా చేస్తే ఈ మార్గంలో భారీ వాహనాలను అనుమతి లేదని గ్రహించి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లారీలు, టిప్పర్ల డ్రైవర్లు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా, ఈ రోడ్డును వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

మామునూరు: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతీ గింజను కొనుగోలు చేసేందుకు సర్కారు సిద్ధంగా ఉందని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో వినాయక మాక్స్ చైర్మన్ అభినేత్ర ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, వైస్ చైర్మన్ సోల్తీ భూమాత, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి, రెవెన్యూ ఆర్ఐ ఆనంద్‌కుమార్, కార్పొరేటర్ గద్దె బాబురావుతో కలిసి ధాన్యం కొనుగోళ్లను వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. సన్న ధాన్యానికి



ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తున్న వెంకట్రాంరెడ్డి

క్వింటాకు రూ.500 చొప్పున ప్రభుత్వం బోనస్ ఇస్తోందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ సాగర్ రెడ్డి, ఏతఈట సత్య ప్రకాశ్, మాజీ సర్పంచు సల్మాన్, కేడల పద్మ, సొసైటీ డైరెక్టర్ వేమన రెడ్డి, రాజగౌడ్, కిరణ్, సమ్మక్క, సరిత, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, ఎల్ల గౌడ్, సంపత్,రాజు, శ్రవణ్, తరగల ప్రసాద్, సోల్తీ నరేందర్, రైతులు పాల్గొన్నారు.

నగరంలో ఘనంగా ‘రన్ ఫర్ జీసస్’



రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

- సేవా దృక్పథం పెంపొందించడమే రన్ ఫర్ జీసస్ : ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కాజీపేట రూరల్: సేవా దృక్పథం పెంపొందించడమే జీసస్ బోధన అని పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని ట్రినిటీ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం కాజీపేట బ్రిడ్జి నుంచి హనుమకొండలోని సీబీసీ చర్చి వరకు సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సునీత, ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ జీసస్ ప్రవచనాలు పవిత్రమైనవని అన్నారు.



హసన్‌పర్తిలో రన్ ఫర్ జీసస్

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: జీసస్ ర్యాలీని హసన్‌పర్తి మండల కేంద్రంలో నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రారంభమైన ర్యాలీ హనుమకొండ వరకు సాగింది. కార్యక్రమంలో పాస్టర్ జాన్సన్, చర్చి అధ్యక్షుడు మేకల సదానందం, గౌరవ సలహాదారులు జన్ను సారయ్య, సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ చేరాలు, కార్యదర్శి జన్ను సదానందం, సహాయ కార్యదర్శి సురేందర్, కోశాధికారి నాగరాజు, సిద్ధార్థ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ పౌరుల బాధ్యత



వరంగల్: రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని కాంగ్రెస్ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు ఎన్టీఆర్‌నగర్‌లో శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగిన జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో ఇంతియాజ్ మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం అవమానించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలో రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహిస్తోందని అన్నారు. భిక్షపతి, కుమార్, నగేష్, అంజయ్య, డాక్టర్ రవికుమార్, ఉబీది సారంగం, డాక్టర్ రాజేందర్, కస్తూరి భరత్, జక్కుల ప్రశాంత్, కొమ్ము వినయ్, సుధీర్, శైజాది, ఏలేంద్ర, త్రివేణి, యాదమ్మ, నజీమా, శైలా, కోమల పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, స్థానికులు

హన్మకొండ: నగరంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం హనుమకొండ మండల కార్యదర్శి వాంకుడోతు వీరన్న డిమాండ్ చేశారు. వారం రోజుల పాటు పార్టీ ఆధ్వర్యంలో పలు కాలనీల్లో చేసిన సర్వేలో గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హనుమకొండ నక్కలగుట్టలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సర్వేలో గుర్తించిన ప్రధాన సమస్యల్లో సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సైడ్ డ్రెయినేజీలు నిర్మించాలని, బ్రిడ్జికి జాలీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, సమ్మయ్య నగర్ నుంచి ప్రెసిడెన్సి స్కూల్ వరకు డ్రాప్ వాల్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా పక్కా గృహాలు నిర్మించాలని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు టి.ఉప్పలయ్య, గొడుగు వెంకట్, డి.భాను నాయక్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రమాదేవి, మండల నాయకులు పల్లపు రాజు, అలుగోజు చారి, ముదురు మంజుల, జెల్లెపల్లి మానస, లాలూ, రమేష్, రవి, కే.సుదర్శన్, లచ్చమ్మ, జగన్, దశరథం, సుధాకర్, భూక్య లాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడి.. అమ్మ ఒడి వంటిది

మడికొండ: ప్రభుత్వ బడి.. అమ్మ ఒడి వంటిదని, సర్కారు పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు మడికొండ జెడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ హెచ్‌ఎంలు బి.సంధ్యారాణి, ఎ.మల్లారెడ్డి తెలిపారు. ఈమేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తొలుత బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంలు మాట్లాడుతూ ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందిస్తున్నట్లు వివరించారు. కంప్యూటర్ విద్య, ఆటపాటలు, ఉచిత యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, కోమల్‌రెడ్డి, శ్రీలత, థామస్‌రెడ్డి, రాజేశ్వరి, అరుణ, రమేష్, వేణుగోపాల్, శిరీష, శోభ, విరాట్, మూర్తి, ప్రభుదాసు, మాధవరెడ్డి, సుకన్య, మేరీ, కవిత, రమేష్‌బాబు, భాస్కర్, సీఆర్‌పీ రేణుక, పొదుపు సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు

పోక్సో కేసు నిందితుడి రిమాండ్

వరంగల్: ఈనెల 26వ తేదీన వరంగల్ గిర్మాజీపేటలో మూడేళ్ల బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన లల్లు రంజాన్‌పై పోక్సో కేసు నమోదైంది. నిందితుడిని శనివారం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.షుకుర్ తెలిపారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ఖిలా వరంగల్: మే 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ రైల్వేగేట్ శాంతినగర్‌లోని రాజశ్రీ గార్డెన్‌లో వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో శనివారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తోందని విమర్శించారు. ఈక్రమంలో కార్మిక వర్గాలు ఏకమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మే 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను



సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వరరావు

జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కార్మిక సంఘాల నేతలు గన్నారపు రమేష్, నర్ర ప్రతాప్, నున్న అప్పారావు, రాజబోయిన యాకయ్య, ముక్కెర రామస్వామి, కాసు మాధవి, రామస్వామి, సంజీవ, రాజు, గాదె కుమార్, యాదగిరి, శ్యామ్, ప్రసంగి, జన్ను ప్రమోద్, లక్ష్మి, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు



పూజలో పాల్గొన్న కమిటీ సభ్యులు, భక్తులు

వరంగల్: ప్రసిద్ధ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి సుదర్శన చక్ర స్నానం, పుష్ప యాగం కార్యక్రమాలను స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, ఈఓ ఎం. భాస్కర్, ఆలయ చైర్మన్, ఎం.సంజీవరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. స్థానిక నాయకుడు చింతాకుల సునీల్ నేతృత్వంలో పుష్ప యాగం, చక్రస్నానాన్ని అర్చకులు వరియోగుల వేణుమాధవ స్వామి, వేణు స్వామి, రామస్వామి, వరుణ్, గోవిందస్వామి, శ్రావణ్, శ్రీకాంత్, క్రాంతి, కిరణ్, మురళి స్వామి జరిపించారు. అనంతరం తోరణాల పద్మజ బృందం సంగీత కచేరీ నిర్వహించారు. కార్యక్రమంలో మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు యాట సత్యనారాయణ, గూడ శారద, నాగరాజు, కొమ్ము రాజకుమార్, విశాల్, గజ్జల లింగమూర్తి బల్సుకురి గోపి, చందర్, సత్యం, మహేష్, బండి సురేష్, పద్మ, శ్రీనివాస్, ఇప్ప ఆదినారాయణ, రాజాకృష్ణ, సాగర్, వెంకట్, శివ, అరుణ్, రాజేష్, శశి, బబ్లు, బండి నగేష్, లావణ్య, నవీన్, శ్రీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఆర్టీసీ ఈడీ సాల్మన్ రాజుకు సన్మానం

హన్మకొండ: టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ సాల్మన్ రాజును ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సంక్షేమ సంఘం నాయకులు సన్మానించారు. ఈడీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి హనుమకొండకు వచ్చిన సందర్భంగా ఆర్టీసీ వరంగల్ రీజియన్ కార్యాలయంలో ఆయనను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అద్దె బస్సుల యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు లక్కం ప్రభాకర్, రీజియన్ అధ్యక్షుడు మారిపల్లి రాంరెడ్డి, ప్రతినిధులు అబీబుద్దీన్, కె.సదానందం పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన



హన్మకొండ చౌరస్తా: పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ 10వ డివిజన్ పరిధిలోని మచిలీబజార్ ముదిరాజ్ కమిటీ హాల్‌లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రసన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. సీడీపీఓ విశ్వజ, పులి సృజన, శోభనబోయిన కుమార్ యాదవ్, రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్వాడా

ఖిలా వరంగల్: వరంగల్ కరీమాబాద్‌లో సూపర్‌వైజర్లు రమాదేవి, మాధవి, ఆశాదేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సీడీపీఓ విద్య, కార్పొరేటర్లు మరుపల్లి రవి, పోశాల పద్మ, గుండు చందన, పల్లం పద్మ హాజరై మాట్లాడారు. చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

బీఆర్‌ఎస్ నేతలు బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఖిలా వరంగల్: పవిత్రమైన లలితామాత గుడి గోడలపైన బీఆర్‌ఎస్ సభ గురించి రాతలు రాసిన నేతలు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు డిమాండ్ చేశారు. దేవాలయ గోడలపై బీఆర్‌ఎస్ నాయకుల రాతలపై బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గుడి, బడి, మసీదు, చర్చి గోడలపై రాజకీయ ప్రకటనలు, ఇతర సంబంధించి రాతలు రాయొద్దన్న నిబంధనలు ఉన్నప్పటికీ బీఆర్‌ఎస్ నేతలు ఉల్లంఘించారని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో మాదాసు రాజు, కర్నె రవీందర్, వాసుదేవ్, సందీప్, ఉమేష్ పాల్గొన్నారు.

కళాకారులను సన్మానించుకోవాలి

హన్మకొండ: కళాకారులను సన్మానించుకోవడం తమ సంస్కృతిలో భాగమని ముదిరాజ్ ఎంప్లాయీస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ అన్నారు. హనుమకొండ జవహర్‌నగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో ముదిరాజ్ కళాకారుడు నేతి వెంకన్నను పులి దేవేందర్, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు శనివారం సన్మానించారు. మెపా జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పులి ప్రభాకర్, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి, తాళ్ల రవీందర్, పెండ్యాల కృష్ణ, పోలుదాసరి రాము, కేశబోయిన కోటేశ్వర్ రావు, మట్టెపెల్లి సాంబయ్య, వాసు శ్రీనివాస్, మట్టెపెల్లి రణధీర్, రోకుల సందీప్, తెప్ప రాజు, గంగాధరి తిరుపతి పాల్గొన్నారు.

కంటి ఆస్పత్రి ప్రారంభం

హన్మకొండ: హనుమకొండ రెవెన్యూ కాలనీలో ఏర్పాటు చేసిన లయన్స్ చారిటబుల్ కంటి ఆస్పత్రిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, లయన్స్ అంతర్జాతీయ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని ప్రశంసించారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్‌రెడ్డి, ప్రతినిధులు దీపక్ భట్టాచార్య, హనుమండ్ల రాజిరెడ్డి, కొండా వేణుమూర్తి, సూర్యరాజ్, విద్యాసాగర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, నరహరి సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ రాజేందర్ రెడ్డి, లక్ష్మీనర్సింహా రావు, డాక్టర్ సుధాకర్ రెడ్డి, కన్నా పరశురాములు పాల్గొన్నారు.

బీసీలకు న్యాయం చేయాలి

ఖిలా వరంగల్: బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాలని బీసీ మేధావుల ఫోరం వరంగల్ జిల్లా సమన్వయ కర్తలు మండల పరశురాములు, ధర్మపూరి రాజగోవిందు కోరారు. వరంగల్ శంభునిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని కొనియాడారు. ఈ రిజర్వేషన్లకు శాశ్వత హోదా కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింప చేయాలని కోరారు. సమావేశంలో శంకేశి వేణు, మధు, కన్నయ్య, నరసింహ రావు, రమేష్‌బాబు, సాంబమూర్తి, యువత పాల్గొన్నారు.

‘లర్నర్స్ ల్యాండ్’లో స్కేటింగ్ ప్రారంభం

వరంగల్: వరంగల్ ఎల్‌బీనగర్, చార్‌బౌళిలోని లర్నర్స్ ల్యాండ్ పాఠశాలల్లో విద్యార్థులకు స్కేటింగ్‌ను ప్రారంభించినట్లు లర్నర్స్ ల్యాండ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తాళ్ల మల్లేషం తెలిపారు. ఎల్‌బీనగర్ పాఠశాల ఆవరణలో ఫ్రీ స్కేటింగ్‌ను శనివారం లాంఛనంగా ప్రారంభించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు. తాళ్ల ఝూన్సీ, వంశీ, చైతన్య, వరుణ్, వైష్ణవి, స్కేటింగ్ కోచ్ అరుణ్, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన వరంగల్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు

వరంగల్ లీగల్: రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ కొండా సురేఖను వరంగల్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు వలుస సుధీర్, ప్రధాన కార్యదర్శి రమాకాంత్, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్, మైదం జయపాల్, శ్రీధర్, సిరిమల్ల అరుణ, శశిరేఖ, శివప్రసాద్, రాజు, మహేందర్, మేఘరాజు, తదితరులు పాల్గొన్నారు.

శంభుని గుడిని అభివృద్ధి చేయాలి

ఖిలా వరంగల్: చారిత్రక ప్రసిద్ధి చెందిన శంభుని గుడిని అభివృద్ధి చేయాలని 37వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుకొండ సువర్ణ కోరారు. ఈమేరకు కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేను బల్దియా కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్ రూ.50 లక్షల నిధులతో ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సీసీ ప్లాట్‌ఫామ్ చేసి, వర్షపు నీరు సాఫీగా పోయేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

వరంగల్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు శనివారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని శ్రీదేవి ఏషియాన్ మాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అగ్నిమాపక కేంద్రం అధికారి దయాకర్ తెలిపారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన మెలకువలపై వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం హనుమకొండ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్రూంలు కేటాయించాలి

దేశాయిపేట: వరంగల్ తూర్పులోని అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్రూంలు కేటాయించాలని ఐద్వా రాష్ట్ర నాయకురాలు నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. దేశాయిపేటలోని లక్ష్మీ మెగా టౌన్‌షిప్ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల ఎదుట జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం 6వ రోజుకు చేరుకున్నాయి.

ఓంకార్ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించాలి

వరంగల్: హనుమకొండ బాలసముద్రంలో కాళోజీ కళాక్షేత్రం పక్కన రెండు ఎకరాల్లో ఓంకార్ విగ్రహాన్ని, విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసి భావితరాలకు ఆయన పోరాట పటిమ, స్ఫూర్తిని అందించాలని ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యుడు మోర్తాల చందర్‌రావు, రాష్ట్ర నాయకులు మాదం తిరుపతి, తాటికొండ రవి కోరారు. ఈమేరకు మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లో శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు.

స్పోర్ట్స్ కోటాను వినియోగించుకోవాలి

రామన్నపేట: స్పోర్ట్స్ ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపాలని జాతీయ అథ్లెట్ పసుపునాటి అశోక్ సూచించారు. శనివారం లాల్‌బహదూర్ కళాశాల వార్షిక వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పసుపునాటి అశోక్ మాట్లాడుతూ.. ప్రతీ ఉద్యోగ విభాగంలో తెలంగాణ ప్రభుత్వం రెండు శాతం ఉద్యోగాలను క్రీడా రంగానికి కేటాయించినట్లు తెలిపారు. ఇదే కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూ.. తాను స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగం సంపాదించినట్లు పేర్కొన్నారు. మరో విశిష్ట అతిథి నెలుట్ల సుమన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీ.హెచ్ రావు మాట్లాడుతూ ఉన్నత విద్యనభ్యసించి లక్ష్యాల్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్, సాంస్కృతిక విభాగాధిపతి సతీశ్ పాల్గొన్నారు.

భూ యాజమాన్య వివరాలతో ఫార్మర్ ఐడీ

వరంగల్ జిల్లా వ్యవసాయాధికారి అనురాధ

వరంగల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రైతులకు 11 అంకెలు గల విశిష్ట సంఖ్యను కేటాయిస్తున్నట్లు వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఓలు, ఏఈఓలకు శనివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆధార్ మాదిరిగానే రైతులకు 11 నంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్)ను కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని పేర్కొన్నారు. రైతు తనకున్న భూముల వివరాలతో ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించనున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూయాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ఫార్మర్ ఐడీ కేటాయిస్తామన్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులు తదుపరి విడుత లబ్ధి పొందేందుకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. రైతులు ఆధార్, భూయాజమాన్య పాస్‌పుస్తకం, ఆధార్‌తో లింకు చేసిన మొబైల్ నంబర్‌ను తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (సాంకేతిక) గౌస్‌హైదర్, సాంకేతిక వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అనురాధ

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ (కుర్తా) అధ్యక్షుడు ప్రొఫెసర్ సదానందం డిమాండ్ చేశారు. తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ కాకతీయ యూనివర్సిటీలోని కాంట్రాక్టు అసిసెంట్ ప్రొఫెసర్లు శనివారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. ఈ మేరకు కేయూలోని పరిపాలన భవనం వద్ద సమ్మె శిబిరాన్ని ప్రొఫెసర్ సదానందం ప్రారంభించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేయూ యూజీసీ మాజీ కోఆర్డినేటర్ రిటైర్డ్ ప్రొఫెసర్ సారంగపాణి, కేయూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ బాధ్యుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, అధ్యాపకులు వీణ, సంగీత్, శశిధర్, కిషన్, కాంట్రాక్టు అధ్యాపకులు కరుణాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

టైంస్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలి

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల్లోని పార్ట్‌టైం అధ్యాపకులకు టైంస్కేల్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు డిమాండ్ చేశారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన పార్ట్‌టైం అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 21 జీఓలో సవరణలు చేసి అధ్యాపకుల నియామకాల్లో పార్ట్‌టైం అధ్యాపకుల సర్వీస్‌ను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవోజీ నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.